01ATP27F_01ATP27F.qxd 27-02-2023 PM 11:12 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 28 ఫిబ్రవరి 2023 | పేజీలు : 04


# ఉగాదికి సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యాన్ని పూర్తీ చేయండి

**- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉగాది నాటికి 10,600ల సామూహిక గృహ ప్రశేశాలకు హౌసంగ్ అధికారులు సిద్ధంగా ఉంచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు హౌసింగ్, నాడు-నేడు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, సచివాలయాల్లో అందిస్తున్న సేవలు, తదితర అంశాలపై ఆర్‌డిఓలు తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 2,336 ఇళ్ళ నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిని వెంటనే పూర్తీ చేసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి అర్బన్, హిందూపురం, హిందూపురం అర్బన్, బుక్కపట్నం తదితర ప్రాంతాల్లో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే వేగం పెంచాలన్నారు. ఇళ్ళ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామసచివాయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, తదితర భవన నిర్మాణాలు 60 నుండి 70 శాతం పూర్తీ కావడం జరిగిందన్నారు. ఆయా భవనాల్లో గ్రౌండ్ కానివి నాలుగైదు రోజుల్లో వెంటనే గ్రౌండ్ చేయాలన్నారు బిబిఎల్‌లో ఉన్నవాటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు మొదలు కాని వాటి మంజూరు రద్దు చేయాలని, ఆయా భవన నిర్మాణాలకు సిమెంట్ మంజూరు చేసినా పనులు చేయని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 33 సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ చేయడం లేదని, ఎట్టిపరిస్థితుల్లోను జీరో ఉండరాదని, ఆధార్ అప్‌డేట్ చేయాలని , ఎంపిడిఓలు సున్నా లేకుండా చూడాలని , సచివాలయాల్లోను ఆధార్ సేవలు అందించాలని, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీ రాజ్ పరిధిలో నాన్ ప్రియారిటీ పనుల క్రింద 836 సిసి, బిటి రోడ్ల పులు మంజూరు కాగా, ఈ పనుల్లో 26 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్‌ను ప్రతి రోజూ పూర్తీ స్థాయిలో నమోదు చేయాలని, సచివాలయాల్లో ల్యామినేషన్ సర్వీసులు చేపట్టాలని, మ్యారేజ్ సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలన్నారు. స్థిరమైన అభివృద్ధి, లక్ష్యాలలో భాగంగా జిల్లాలో 80 వేల మంది 0-5 యేళ్ళ మధ్య చిన్నారులు ఉండగా, 50 వేల మంది వరకు ఆధార్ అప్‌డేట్ చేయాల్సి ఉందని, చిన్న పిల్లల విసయంలో సోమ, మంగళవారం నిర్వహించే స్పెషల్ క్యాంపులను ఉపయోగించుకోవాలన్నారు. 6-9 యేళ్ళ మధ్యంలో 14 వేల మందికి, గర్భవతులు 2,300 మందికి ఆధార్ అప్‌డేట్ చేసేలా చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా లబ్ధిదారుల ఈ కెవైసి అప్‌డేషన్ ప్రక్రియని చేపట్టాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి ఓటరుని కలవండి..

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయండి

**- ప్రజా ప్రతినిధులకు.. నేతలకు దిశ నిర్దేశం చేసిన మంత్రి పెద్దిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశానికి హాజరైన జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిశీలకులు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క ఓటరుని కలిసి వైసిపికి ఓటు వేయించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైసిపి జిల్లా ప్రజా ప్రతినిదులు నేతలకు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిశ నిర్దేశం చేశారు. నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో జిల్లాప్రజా ప్రతినిధులు, జిల్లా పరిశీలకులతో, అంతకు మునుపు కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హోహన్‌రెడ్డి పరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు, పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారు. ఉపాధ్యాయుల, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీలు సునాయాసంగా గెలిచే ఎన్నికలు అయినప్పటికీ అందరూ జాగ్రత్తగా పని చేసి మెజార్టీ సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీం ద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారన్నారు. ప్రతి ఓటరును నేరుగా కలిసి, వ్యవస్థను పార్టీలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిశీలకులందరూ నియోజకవర్గాల్లోనే అందుబాటులో ఉండి ఎన్నికల్లో పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల విజయంలో ప్రతి శాసనసభ్యుడు కీలకపాత్ర పోషిస్తాడని పేర్కొన్నారు. యూనియన్లకు సంబంధం లేకుండా అనేక మంది ఉపాధ్యాయులు వైసిపికి మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరగాల్సిన ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని సూచించారు. పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో భారీ విజయం దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై జిల్లా ప్రజా ప్రతినిదులతో ఆయన చర్చించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో పని చేయాలని ప్రతి ఓటరును కలిసే విధంగా చూడాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపికైన మంగమ్మను ఇంతకు మునుపు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాలువాతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, అనంత వెంకటరామిరెడ్డి కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, ఇక్బాల్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిశీలకులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసేవారే కుటుంబ సాధికార సారధులుగా ఉండాలి

**- రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత**



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** గ్రామస్థాయి నుంచి అమరావతి వరకు అరాచకాలు సృష్టిస్తున్న ఈ ప్రభుత్వానికి చివరి రోజులు ప్రారంభమయ్యాయని, మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రస్తుతం ప్రతి బూత్ లెవెల్‌లో పార్టీని మరింత పటిష్టం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆమె సూచించారు. అనంతపురం రూరల్ మండలం , పోలింగ్ బూత్ నెంబర్ 85, 96వ పోలింగ్ బూత్‌ల పరిధిలోని తెలుగుదేశంపార్టీ నాయకులతో ఆమె సమావేశయ్యారు. నగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలోపార్టీ క ఈలక నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. చాలా మంది నాయకులు ఇంకా ఎన్నికలకు చాలా సమయం ఉందని భావిస్తున్నారని ఎంత మాత్రం సరికాదన్నారు. ఎన్నికలు ఎంతో దూరం లేవని, ఇప్పటి నుంచి కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకుంటూ పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా నకిలీ ఓటర్లు చేర్చి ఉంటే కచ్చితంగా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అధికారులు స్పందించకపోతే కచ్చితంగా రాష్ట్ర ఎఇన్నకల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

**- ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి**

**- ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్, ఐఏఎస్ (పట్టభద్రుల నియోజకవర్గం) ఎ.హరి జవహర్‌లాల్, ఐఏఎస్(ఉపాధ్యాయుల నియోజకవర్గం)**



మాట్లాడుతున్న అధికారులు



కార్యక్రమానికి హాజరైన జిల్లా స్థాయి అధికారులు

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

కడప-అనంతపురం-కర్నూలు జిల్లా పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్, ఐఏఎస్ (పట్టభద్రుల నియోజకవర్గం) ఎం.హరి జవహర్‌లాల్, ఐఏఎస్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం)లు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై తీసుకుటున్న చర్యల గురించి వివిధ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్న అంశాలపై పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్, ఐఏఎస్ పలు సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనల మేరకే పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పికటిప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులకు ఎన్నికల పట్ల అవగాహన, అనుభవం ఉన్నప్పటికీ ఎటువంటి పరిస్థితుల్లో అతి విశ్వాసం పనికిరాదన్నారు. ఎన్నికల ప్రక్రియలో చేపట్టే పనులు పట్ల చాలా అప్రమత్తంగాఉండాలన్నారు. నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్ లాల్, ఐఏఎస్ మాట్లాడుతూ.. ఎన్నికల పరిశీలకులుగా తాము అధికారులకు అందుబాటులో ఉంటామన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుని, పక్కాగా అమలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలు, నియమాలు, సూచనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో, జాగ్రత్తగా ఎన్నికల మ్యాన్యువల్‌లను చదువుకొని, పనులు చేపట్టాలన్నారు. అందులో కూడా ఏవైనా అనుమానాలు ఉంటే నేరుగా ఎన్నికల కమిషన్ నుంచి క్లారిఫికేషన్‌ను పొందాలన్నారు. ముఖ్యంగా నిర్దేశిత సమయంలో ఎన్నికల సామాగ్రిని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. దీంతోపాటు ఎన్నికల సామాగ్రి నాణ్యతతో కూడినదై ఉండాలన్నారు. ప్రత్యేకించి బ్యాలెట్‌పేపర్ ప్రింటింగ్‌కు సంబంధించి అభ్యర్థుల పేర్లలలో అక్షర దోషాలు లేకుండా ప్రింట్ చేయాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ నాణ్యతగా ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. శాసనమండలి ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎన్నికల పరిశీలకులకు తెలిపారు. మాస్ పవర్, ట్రైనింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్ ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజ్‌మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్ ఆక్టివిటీ, బ్యాలెట్ బాక్సుల ప్రొక్యూర్‌మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, ఎలెక్టోరల్ రోల్స్, స్ట్రాంగ్‌రూమ్స్ అండ్ కౌంటింగ్ సెంటర్స్, మైక్రో అబ్జర్వర్స్, వెబ్ కాస్టింగ్ తదితర కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల ఎనియోజకవర్గాలకు 84 పోలింగ్ స్టేషణ్లు, టీచర్ల నియోజకవర్గాలకు 33 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 579 మంది పోలింగ్ సిబ్బందిని కూడా నియమించామని, వారికి శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ.. శాసనమండలి ఎన్నికలకు శాంతి భద్రలు దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అబ్జర్వర్లకు తెలిపారు. 33 రూట్లలో మొబైల్ పార్టీలను, 54 లొకేషన్స్‌లలో ఫ్లయింగ్ టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. 27 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, 20 పికెట్స్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. అదనపు సిబ్బంది కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. అన్ని లైసెన్స్ వెపన్స్‌ను తాము ఆధీనంలోకి తీసుకున్నామన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డిఓలు మదుసూధన్, ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర వివిధ నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేల్‌ట్యాక్స్ కార్యాలయంపై

# ఎసిబి దాడులు

**- రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సిటిఒ, పలువురు ఉద్యోగులు**



పట్టుబడిన సిటిఒ, ఉద్యోగులు

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

హిందూపురం సేల్‌ట్యాక్స్ కార్యాలయంపై సోమవారం ఎసిబి ఇన్‌చార్జ్ డిఎస్‌పి సూర్యనారాయణస్వామి ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 30 వేలు లంచం తీసుకుంటూ సిటిఒ వెంకటశ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్లు రాజశేఖర్, జ్యోతిరావు, అటెండర్ శేఖర్‌లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పరిగి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదాడులు నగేష్ కర్నూల్, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని పలు పట్టణాల్లో ఎగ్జిబిషన్ నిర్వహిస్తుంటాడు. అయితే సిటిఒ వెంకటశ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్‌లు నాగేష్‌తో మీ లావాదేవీలు ఎక్కువ వున్నాయని వాటిని తక్కువ చూపిస్తూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నావని 50 వేల రూపాయల లంచం ఇవ్వాలని లేకపోతే మీ పర్మినెంట్ జిఎస్‌టి రద్దు చేస్తామని డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో నగేష్ 30 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకుని ఎసిబి అధికారులకు సమాచారం అందించారు. దీంతో సోమవారం బాధితుడు నగేష్ సేల్‌ట్యాక్స్ కార్యాలయానికి వచ్చి లంచం డబ్బులు ఇచ్చేందుకు సిటిఒ వద్దకు వెళ్లగా సదరు డబ్బును రాజశేఖర్‌కు ఇవ్వాలని సిటిఒ సూచించగా ఆ డబ్బును ఇస్తున్న సమయంలో ఎసిబి అధికారులు పట్టుకున్నట్లు డిఎస్‌పి మీడియాకు తెలిపారు.



పట్టుబడిన నగదు

# అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యురాలిగా ఎస్.మంగమ్మ ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యురాలిగా ఎస్.మంగమ్మ ఎంపికైనట్లు ధృవీకరిస్తూ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ ధృవపత్రాన్ని అందజేశ్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని ఆర్ఓ ఛాంబర్‌లో ఉపసంహరణల గడువు ముగిసిన అనంతరం ఎస్.మంగమ్మ అనంతపురం స్తానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యురాలిగా ఎంపికైట్లు రిటర్నింగ్ అధికారి ధృవపత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, పెనుకొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్.మంగమ్మను మంత్రులు, జడ్పి చైర్మన్ బొకేలను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు ఆమెకు అభినందించారు.



ఎమ్మెల్సీగా ఏకగ్రీమైన ధృవపత్రాన్ని అందుకుంటున్న ఎస్.మంగమ్మ ←

ఎమ్మెల్సీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా ప్రజా ప్రతినిధులు →



## ఏడాది పచ్చని పంట అగ్గిపాలు

-చెరకుతోట దగ్ధం -రూ.25 లక్షలు నష్టం



ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు వేణుగోపాల్‌రెడ్డి

**లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

పూర్తిగా కాలిపోయిన చెరకుతోట



ఏడాది పాటు కష్టపడి ఎన్నో ఆశలు పెట్టుకున్న పచ్చని చెరకు తోట కళ్లముందే అగ్గిపాలు కావడంతో ఆ రైతు కన్నీళ్ల పర్యంతమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి మండలం బిసలమానేపల్లికి చెందిన రైతు వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డికి చెందిన ఓబుళాపురం గ్రామంలో తనకున్న వ్యవసాయ పొలంలో 7 ఎకరాలకు పైగా గత ఏడాది చెరకు పంట సాగుచేశారు. పంట పూర్తిస్థాయిలో ఆశాజనకంగా వుండడంతో గత 20 రోజుల క్రితం చెరకు గానుగని కూడా పెద్దఎత్తున ఏర్పాటు చేసి బెల్లం తయారు చేస్తున్నారు. అయితే ఎప్పటిలాగే గానుగ, బెల్లం ఆడుతున్న సమయంలో చెరకు తోటలో ప్రమాదవశాత్తు ఆకస్మాత్తుగా పెద్దఎత్తున మంటలు రావడంతో భయాందోళనకు గురైన కూలీలు చెరకుతోట వద్దకు పరుగుతీయగా అప్పటికే మంటలకు గాలి తోడు కావడంతో 5 ఎకరాలకు పైగా పూర్తిస్తాయిలో చెరకుతోట కాలిపోయింది. చుట్టుపక్కల వున్న రైతులు, కూలీలు మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నించినా సాధ్యంకాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది తోటవద్దకు చేరుకునే సమయానికి పూర్తిగా పంట కాలిపోయిందని సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించినప్పటికి కాలిపోయిందని వాపోయాడు. రైతు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెరకు పంట సాగు చేస్తే పంట అధిక దిగుబడి వచ్చినప్పటికి గానుగ ద్వారా బెల్లం తయారు చేస్తున్నామని ఒక్కసారిగా 5 ఎకరాలకు పైగా వున్న చెరకుతోట ప్రమాదవశాత్తు ఆగ్గిపాలు కావడంతో తల్లడిల్లిపోతున్నామని ఇప్పటికే 25 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకుని న్యాయం చేయాలని ఆయన కోరుతున్నాడు.

## వైభవంగా కరిబసవేశ్వరస్వామి ఫలార పూజ

**అమరాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వైభవంగా ఫలార పూజా దృశ్యం

మండల పరిధిలోని ఆరోనపల్లి గ్రామం నందు సిద్దలింగమ్మ, నాగరాజుల దంపతుల చేత శ్రీ కరిబసవేశ్వరస్వామి ఫలార పూజ కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం నందు కర్నాటక రాష్ట్రం దసూడి చిత్తప్ప స్వామి, బాలేపల్లి మంజునాథ స్వామి, దొడ్డ ఆలదమర మంజు, వీరాపురం తిప్పేస్వామి తదితరుల చేత స్వామి వారికి విశేషా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సిగతూర్పి, నిడిగల్లు, ఆలదపల్లి, తనకనపల్లి గ్రామాల్లోని భజన భక్త బృందం వారిచే దేవునిపై భజన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. విచ్చేసి భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గాలి జనార్దన్‌రెడ్డి మాట్లాడే ముందు ఆత్మ పరిశీలన చేసుకో

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణప్ప

**పావగడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



అటవీ శాఖ కార్యాలయంను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే

కెఆర్‌పిపి వ్యవస్థాపకులు, మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి ఒకరి గురించి మాట్లాడే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని గాలి జనార్ధన్‌రెడ్డి మాజీ మంత్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణప్ప హితవు పలికారు. సోమవారం పావగడ పట్టణ సమీపంలోని అటవీ శాఖ 30 లక్షలరూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివారం పట్టణంలోని గురుభవన్ మైదానంలో కెఆర్‌పిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గాలి జనార్ధన్‌రెడ్డి పాల్గొని వచ్చే ఎన్నికల్లో వెంకటరమణప్పను ఓడిస్తే ఇంటికే పరిమితం అవుతారని మాట్లాడడం సరికాదన్నారు. మాకు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశామని తమ ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు 100 మంది గాలి జనార్ధన్‌రెడ్డిలు వచ్చినా నన్ను ఇంటికే పరిమితం చేయడం చేతకాదని తీవ్రంగా మండి పడ్డారు. ఒకరి గురించి మాట్లాడే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. గాలి జనార్ధన్‌రెడ్డి నీవు జైలుకు వెళ్లకుండా చూసుకో అంటూ తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధేష్‌బాబు, పావగడ మున్సిపల్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మడకశిరకు తరలిరండి

**అమరాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటలకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మంగళవారం నియోకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల కన్వీనర్ గణేష్, నియోకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్‌లు తెలిపారు. కావునా ఈ కార్యక్రమానికి టిడిపి అబ్జర్వర్ పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇంచార్జ్ పల్లె రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నాంటున్నారని.. ముఖ్య నాయకులు, వివిధ హోదాలు ఉన్న టిడిపి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గ్రాడ్యుయేట్స్ 456.. టీచర్లు ఇద్దరు

**అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మార్చి నెల 13వ తేది అటు గ్రాడ్యుయేట్స్, ఇటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మండలంలో 456 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు ఓటు హక్కు ఉంది కానీ, మండలంలో వందలాది మంది టీచర్లు ఉన్న కేవలం ఇద్దరు టీచర్లకు మాత్రమే ఓటు హక్కు వచ్చింది. దీనికి కారణం ఏమని ప్రభాతవార్త ఆరాతీయగా.. ఆధార్‌కార్డులు కర్ణాటకలో ఉండటమే అన్న విషయం తెలిసింది. ఓటరు జాబితా ఎక్కడుంటే టీచరు ఓటర్లు గ్రాడ్యుయేట్ ఓటర్లను కూడా నమోదు చేయాలి కానీ, కర్ణాటక ఆధార్‌కార్డు నెపంతో టీచర్లకు ఓటు హక్కును కల్పించక పోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ఆధార్ భారతదేశంలో ఎక్కడున్నా ఒక వ్యక్తికి ఒకే ఆధార్ నెంబర్ ఉంటుంది. ఏ రాష్ట్రంలో చేసుకున్నా ఆధార్ ఒక్కటే. ఆ నెపంతో ఓటు హక్కు లేక పోవడం ఎంత వరకు సమంజసం అని టీచర్లు ప్రశ్నిస్తున్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వాల్మీకి లోకేష్



మంత్రి పెద్దిరెడ్డితో లోకేష్

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

వైసిపి రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం అనంతపురంలో శ్రీసత్యసాయి జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు వాల్మీకి లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల వాల్మీకి లోకేష్ మంత్రి పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయరెడ్డి, తదితరులు వున్నారు.

## రామకృష్ణారెడ్డి ఆశయసాధన కొరకు కృషి చేస్తాం

**హిందూపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



రామకృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సోదరి మధుమతి, తదితరులు

వైకాపా మాజీ సమన్వయకర్త చౌలూరు రామకృష్ణారెడ్డి ఆశయసాధన కోసం కృషి చేస్తామని ఆయన సోదరి మధుమతి అన్నారు. సోమవారం ఆయన జయంతిని పురస్కరించుకుని చిలమత్తూరు, లేపాక్షి, చౌలూరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని రామకృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మధుమతి మాట్లాడుతూ వైఎస్ ఫ్యామిలీకి వీరాభిమానిగా వుంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన నాయకుడు అని మృధుస్వభావి అయిన ఆయన హత్యకు గురికావడం బాధాకరమన్నారు. ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తామన్నారు.. రామకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

**పరిగి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పరిగి మండలం కొడిగెనహళ్లి ఏపిఆర్‌జెసి కళాశాల సీనియర్ అసిస్టెంట్ శివారెడ్డి, సుజాత, చెన్నకేశవులుపై చర్యలు తీసుకోవాలని సోమవారం తహశీల్దార్ సౌజన్య లక్ష్మికి ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ వినతిపత్రం అందచేశారు. కళాశాలలో దళితుల పట్ల వివక్షత చూపుతూ వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఎంఎస్ఎఫ్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, నారాయణ, రమేష్, గోపాల్, ఆదిలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని దేవస్థానం స్థాపన ఉత్సవాలు

- ఘనంగా జలది పూజ

**అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో నూతనంగా సీతరామస్వామి దేవస్థానాన్ని గ్రామస్తులు నిర్మించుకున్నారు. సదరు దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన, కళశ స్థాపన, ధ్వజ స్తంభ స్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మొదటి రోజు సీతారామస్వామికి జలది పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, స్వస్తి, దేవానందీ, మాతృక పూజ, రుత్విక్‌పూజ, రక్షాబంధనం, కళశస్థాపన, గంగపూజ కార్యక్రమాలను సోమవారం నిర్వహించినట్లు సీతారామ శాస్త్రి తెలిపారు. స్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలతో అలంకరించడంతోపాటు కళశాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.

## రెండుగంటలైనా కానరాని 108

- గాలిలో కలిసిన ప్రాణం



నొప్పి అని మృతి చెందిన వ్యక్తి దృశ్యం

**అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వడగుంటనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మన(40) నొప్పి అని, గ్యాస్ట్రిక్ అని చికిత్స కోసం మండల కేంద్రానికి వచ్చి చికిత్స కోసం వెళ్తుండగానే నొప్పి అధికమవడంతో ఆసుపత్రి దగ్గర ఉన్న రోగులు 108కు సమాచారం అందించారు. సమాచారం అందించి రెండు గంటలైనా 108 వాహనం రాకపోవడంతో నొప్పి నొప్పి అని బాధపడుతూనే ఆ వ్యక్తి హరీ మన్నాడు. అతని ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. 108కు సమాచారాన్ని జడ్పిటిసి ఉమేష్‌తోపాటు రోగులు అందించి 108 వాహనం వస్తుందని రెండు గంటలపాటు నిరీక్షించినా 108 రాకపోవడంతో ఒక నిండు ప్రాణం బలైపోయిందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగళి మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున 108కు సమాచారం ఇస్తే శిర నుంచి తుమకూరు ఆసుపత్రికి తరలిస్తే ఆ విధంగా 108 వారు సేవలు అందిస్తే ఎంతో మంది రోగులు ప్రాణాలతో బయటపడుతారని, ఆ విధంగా ఆలోచించి సేవ చేయాలన్నారు. 108కు సమాచారం అందించి కూడా ఈ రోజు ప్రాణాలు రక్షించ లేక పోయారని, 108 వాహనం వారు సమాచారం అందిన గంటలో వస్తే ఎవరికైనా ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌కు విద్యార్థి ఎంపిక

**అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



సైన్స్‌ఫెయిర్‌కు విద్యార్థి యశ్వంత్

అగళి ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న యశ్వంత్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చక్రధర్ పిడి నారాయణస్వామి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి విజయవాడలో జరిగే సైన్స్ ఫెయిర్‌కు పిడి నారాయణస్వామి తీసుకెళ్లారు. అక్కడ కూడా విద్యార్థి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం ఆకాంక్షించారు.

## మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ చేతుల మీదుగా పాటూరి శంకర్‌రెడ్డికి సన్మానం

**గోరంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా వైసిపి రైతు విభాగం అధ్యక్షులుగా నియమితులైన పాటూరి శంకర్‌రెడ్డికి సోమవారం గోరంట్ల మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ హాజినూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ నాయకత్వంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మైనార్టీ సోదరులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### సుబ్బారెడ్డిని పరామర్శించిన మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్



సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న దృశ్యం

గత కొంతకాలంగా అనారోగ్యంతో అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండల వైసిపి నాయకులు, మాజీ ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డిని గోరంట్ల మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ హాజినూర్ మహమ్మద్ పరామర్శించారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు షేక్‌అతావుల్లా, వైసిపి నాయకులు షేక్‌నబీరసూల్, మసూద్‌వలి, పీర్‌మహమ్మద్, మునాఫ్, చోటూ, అబూబకర్, హబీబ్, మన్సూర్, బాబాజాన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పక్క రాష్ట్రాలకు కలప రవాణా

-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

- వాల్టా చట్టాన్ని దిక్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం



అక్రమంగా తరలిస్తున్న కలప

**గోరంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలో వాల్టా చట్టాన్ని దిక్కరించి అడ్డంగా పచ్చని చెట్లను నరికి అక్రమంగా కలపను పక్క రాష్ట్రాలకు అక్రమంగా లారీల్లో తరలిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేసి అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు పరిరక్షణ పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర్‌నాయుడు, హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డిలు స్థానిక తహశీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం తహశీల్దార్‌తో కలిసి కలప నిల్వ చేసిన డిపోలను, కలపను లోడ్ చేసిన లారీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడు, భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో రెండవ కరువు జిల్లాగా వున్న శ్రీసత్యసాయి ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో వాల్టా చట్టాన్ని దిక్కరించి అక్రమంగా చెట్లను నరుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి సమీపంలోని ప్రధాన రహదారి పక్కన వున్న టింబర్ డిపో వద్దకు తహశీల్దార్ రంగనాయకులు, స్థానిక ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్, భాస్కర్‌నాయుడు, భాస్కర్‌రెడ్డిలు చేరుకుని డిపో యజమానులతో మాట్లాడుతూ మీరు సంబంధిత అధికారులతో అనుమతి తీసుకుని వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు. టింబర్ డిపో యజమానులు అనుమతి పొందిన పత్రాలను తహశీల్దార్‌కు సమర్పిస్తామని తెలిపారు.

## ఆర్డీటిలో రీజనల్ లెవల్ క్విజ్ పోటీలు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ప్రతిభ కనబరచిన వారితో ఆర్డీ

ఆర్డీటి ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి క్విజ్‌పోటీలు సోమవారం నిర్వహించినట్లు ఆర్డీ ప్రమీల, ఏటిఎల్ రుక్మాంగదలు తెలిపారు. రీజన్ పరిధిలోని 10 మండలాలకు చెందిన 10టీములు నుండి 40మంది విద్యార్దులు ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నారు. ఇందులో కొత్తచెరువు ఏరియా నుండి 132మార్కులతో ప్రధమ స్థానం, 111మార్కులతో ముదిగుబ్బ టీం ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ప్రధమ, ద్వితియ స్థానంలో నిలిచిన వారికి ఆర్డీ బహుమతులు అందజేశారు. వీరు మార్చి 11న అనంతపురంలో జరిగే సెంట్రల్ స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నుండి రామక్రిష్ణ, ఎడ్యుకేషన్ ఏస్టీఎల్ పూజిత, రెడ్డెప్ప, నాగభూషణం, సంఘం ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలంటే ఉలుకెందుకు

**బుక్కపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వడ్డెర సంఘంనాయకులు

అనాదిగా వెనుకడిన వడ్డెర కులస్తులు రాజకీయంగా ఇప్పుడిప్పుడే ఎదుగుతుంటే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ఉలుకెందుకని శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంఘం నాయకులు డిఎస్‌పి వేణుగోపాల్, రామసాగరం ఆది, కొత్తచెరువు పెద్దన్నలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం వారు బుక్కపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆదివారం పుట్టపర్తిలో వడ్డెర్ల ఆత్మీయ సమావేశంను నిర్వహించడంజరిగిందని, ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి వడ్డెర సంఘం నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున హాజరై తమ కార్యాచరణ గురించి చర్చించడం జరిగిందన్నారు. అయితే దీనిని జీర్ణించుకోలేకపోయిన మాజీ మంత్రి పల్లె తమ మనోభావాలు దెబ్బతినేలా పలువురి వద్ద తమ సంఘాన్ని, కులస్తులను, నాయకులను చులకన చేసి మాట్లాడడం భావ్యం కాదన్నారు. తమ సంఘం నిధులతో సమావేశం ఏర్పాటు చేసుకుంటే వడ్డెర్ల సమావేశానికి తానే ఆర్ధికక సహాయం అందించినట్లు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, తాము ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిర అవసరం లేదన్నారు. ఇప్పటికైనా పల్లె కుళ్ళు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

## ఎంపిపి పదవికి గుర్రం వనజ రాజీనామా

- వైస్ ఎంపిపి గజ్జల వెంగళ్‌రెడ్డికి బాధ్యతలు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలో మండల పరిషత్ అధ్యక్షురాలిగా వున్న గుర్రం వనజ శ్రీనివాసరెడ్డి తమ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపే రాజీనామా పత్రాన్ని జెడ్పి సిఈఓ భాస్కర్‌రెడ్డికి పంపగా ఆయన ఆమోదించినట్లు వైస్ ఎంపిపి గజ్జల వెంగళ్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీన ఎంపిపి గుర్రం వనజ జెడ్పి సిఈఓకు రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ రాజీనామాను ఈనెల 25న ఆమోదించారు. నూతన అధ్యక్షులుగా వైస్ ఎంపిపి గజ్జల వెంగళ్‌రెడ్డిని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వెంగళ్‌రెడ్డికి అందరూ సహకరిచాలని ఎంపిడిఓ ఆదేశించారు. దీంతో గజ్జల వెంగళ్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఫిర్యాదులపై అలసత్వం వద్దు

-గ్రీవెన్స్‌లో ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్‌పి, ఎఎస్‌పిలు

**పుట్టపర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

బాధితల ఫిర్యాదులపై ఆలసత్వం వహించ వద్దని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం పుట్టపర్తి ఎస్‌పి కార్యాలయంలోని గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 37 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధితులను నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రస్తా వివాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి/భర్త వేధింపులు, ఉద్యోగమోసాలు, భూవివాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ క్రైమ్ వంటి పలు సమస్యలను బాధితులు ఎఎస్‌పికి విన్నవించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్ఐ, సిఐ, డిఎస్‌పిలకు వాటిని గుఇరంచి మాట్లాడి చర్యలు తీసుకోమన్నారు. పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని, ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అప్పర్ భద్రపై ముఖ్యమంత్రి మౌనమేలా?

-రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమించాలి

-ఏపి కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి

**పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి

కర్ణాటకలో భా.జ.ప ప్రభుత్వం కేంద్రం సహ కారంతో అక్రమంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించి రాయలసీమను ఏడారిగా మారుస్తున్న తరుణంలో ఒక రాయలసీమ వాసి అయ్యుండి కూడా ముఖ్య మంత్రి వై.ఎన్.జగన్మోహన్ రెడ్డి మౌనమేల వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎపి కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి ప్రశ్నించారు. సోమవారం పుట్టపర్తిలోని డిసిసి అధ్యక్షులు కోటా సత్యం గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 29.5 టిఎంసిల కెపాసిటితో కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధం కాగా, అందుకు కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తూ జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి రూ.5,300 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నోరుమెదపక పోవడం దేనికి సంకేతమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు సక్రమంగా నీరు ఇవ్వని కేంద్ర ప్రభుత్వం రాయలసీమను ఎడారిగా మార్చే అప్పర్ భద్రకు కర్ణాటక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్వార్థ పూరిత ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రానికి అన్యాయం చేస్తోందన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం వల్ల శ్రీశైలంకు నీటి ప్రవాహం రాకపోతే ఫలితంగా హంద్రీనివా, వెలిగొండ, గాలేరు నగరి, తెలుగుగంగా తదితర ప్రాజెక్టులకు నీరు సక్రమంగా అందదన్నారు. శ్రీశైలం నుండి తెలంగాణ వారు పాలమూరు, రంగారెడ్డి తదితర ప్రాజెక్టులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని లాగేస్తారని, రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలన్నారు. ఈ విషయంపై రాయలసీమ ప్రజలలో చైతన్యం రావాలని, రాజకీయ పార్టీలు ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు కోటాసత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించండి



పట్టభద్రుల ఓటు అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరఫున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగస్తులు, పట్టభద్రులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అభ్యర్థించారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం, ఎంపిడిఓ, తహశీల్దార్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో పల్లెతో పాటు ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మీరంతా ఉద్యోగులు పట్టభద్రులు ఏది మంచో ఏది చెడో మీకు తెలుసునని, ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. అనంతరం పల్లె విలేకరులతో మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలోని పట్టభద్రులందరినీ కలిసి ఓటు అభ్యర్థిస్తున్నామన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, తమ అభ్యర్థి తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రూరల్ కన్వీనర్ విజయ్‌కుమార్, బొమ్మయ్య, సామకోటి ఆదినారాయణ, దారపనేని చంద్రశేఖర్, ఆవుల సుబ్రమణ్యం, ఆంబులెన్స్ రమేష్ పాల్గొన్నారు.

## రత్నాకర్‌ను కలసిన హరి-హర క్షేత్రం కమిటీ సభ్యులు



ఆర్.జె.రత్నాకర్‌ను కలసిన హరిహర క్షేత్రం బృందం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సమీపాన ఏనుగులపల్లికి చెందిన హరిహర క్షేత్రం కాశీ విశ్వేశ్వర ఆలయం కమిటీ సభ్యులు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాడు ఆలయ ధర్మకర్త శ్రీరాములు ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆయనను కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి బాబా అవతరించిన పవిత్ర పుణ్యక్షేత్రం పుట్టపర్తికి సమీపాన ఎనుములపల్లి గ్రామంలో హరిహర క్షేత్రం నిర్మాణం పనులు పూర్తిదశకు చేరుకున్నాయని వివరించారు. రాయలసీమలో అతిపెద్ద ఆలయంగా రెండంతస్తుల ఆలయం పై ధ్యానముద్రలు, మహాశివుడు ఆశీనుడైన సుందర రూపంతో నిర్మాణం జరిగిందన్నారు. పవిత్ర చిత్రావతి నది సమీపాన వెలసిన హరిహర క్షేత్రం కాశీ విశ్వేశ్వరాలయం దాతల సహకారంతో అద్భుతంగా రూపుదిద్దుకుందన్నారు. ఈ ఆలయాన్ని సందర్శించాలని ఆర్.జె.రత్నాకర్‌ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. త్వరలోనే తప్పక విచ్చేసి ఆలయాన్ని సందర్శిస్తానని, అవసరమైతే తన వంతు సహకారం అందిస్తానని ఆయన కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. రత్నాకర్‌ను కలసిన వారిలో ఆలయ కమిటీ బృందం శ్రీరాములు, ఎద్దుల చిదంబర్ రెడ్డి, చింతాదామోదర్ రెడ్డి, అయ్యా మల్లికార్జున, తిరుపాల్, వెంకటేష్, కేశవులు, ఎన్.శాంతమ్మ, జయమ్మ, చెక్కిరమ్మ, బోయ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు నైట్ విజిట్లు చేయండి
## - ఎంఈవోలకు డీఈవో యం.సాయిరాం ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రతి టీచర్, హెచ్ఎం, ఎంఈవో, డీవైఈవో విద్యార్థుల ఇళ్లకు రాత్రి పూట వెళ్ళి ఏ విధ ంగా చదువుతున్నారని ఆరా తీయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. సాయిరాం ఎంఈవోలను ఆదేశించారు. సోమవారం నగరంలోని సైన్స్ సెంటర్‌లో అనంతపురం డివిజన్ పరిధిలోని ఎంఈవోలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ...త్వరలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని, షెడ్యూల్ కూడా వచ్చాయని, అందు వలన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అనంత సంకల్పం కార్యక్రమం అమలు చేస్తున్నా మన్నా రు. అదే విధంగా రాత్రి పూట పదో తరగతి విద్యార్థులు చదువు తున్నారా? లేదా? అని తెలుసుకోవడానికి ప్రతి టీచర్, హెచ్ఎం, ఎంఈవో, డీవైఈవో నైట్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇలా చేయడం వలన విద్యార్థులతో మరింతగా చదువుకుంటారన్నారు. ఇంటి వద్ద సెల్‌ఫోన్, టీవీ లు దూరంగా ఉంచి, విద్యార్థులకు చదువుకునే వాతావరణం కల్పిం చాలని వారి తల్లిదండ్రులకు సూచించాలన్నారు. అదే విధంగా ట్యాబులను వినియో గిస్తున్నారా? లేదా? అని కూడా ఆరా తీయాలన్నారు. ఇటీవల తాను తనిఖీ చేసిన పాఠశాలల్లో పలు లోపాలను గుర్తించామన్నారు. విద్యార్థినీల కోసం ప్రతి స్కూల్లో ఫిర్యాదు బాక్సు ఏర్పాటు చేయాలని, దానిని ప్రతి పదిహేను రోజులకు ఒక సారి ఓపెన్ చేసి పరిష్కరించడానికి చర్యలు తీసుకో వాల న్నారు. కొన్ని స్కూల్లో టీసీలు తీసుకెళ్ళిన పిల్లల పేర్లు ఇంకా తొలగిం చలేదని, అలాంటి పేర్లు వెంటనే తొలగించాలన్నారు. ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, కార్య క్రమాలపైన విద్యార్థులకు తెలి యజేయాలన్నారు. పేరెంట్స్ కమిటీలు సరిగ్గా నిర్వ హించడం లేదని, అలాంటి స్కూల్స్‌ను గుర్తించి హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీవై ఈవోను ఆదేశించారు. తా త్కా లిక సర్దుబాటు టీచ ర్లు వెంటనే జాయిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోలు, డీవైఈ వోను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి కాని స్కూల్స్ హెచ్ఎంలకు కూడా నోటీసులు జారీ చేయాలన్నారు. టీచర్లు, విద్యార్థులు బైజ్యూస్ ట్యాబులను వినియోగించేలా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి విద్యార్థి యూనిఫాంలో పాఠశాలకు వచ్చేలా టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు తీసు కోవాలన్నారు. నాడు-నేడు రెండో విడత పను లను ఇంజనీర్లు, ఏఎంపిలు, మహిళా పిఎస్, గ్రామ- వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తనిఖీలు చేసి ఫోటోల ను అప్‌లోడ్ చేయాల న్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి విద్యా శాఖకు మంచి పేరు తీసుకురా వాలన్నారు. వీటితో పాటు మరిన్ని అంశాలపై డీఈవో సమీక్షి ంచి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో పద్మ ప్రియ, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపీవోలు మారుతి, నాగరాజు, సమగ్రశిక్ష ఏఎస్‌వో గురుముని కృష్ణ, ఏపీవో నారాయణస్వామి, ఏఎంవో హరిక్రిష్ణ,అసిస్టెంట్ సెక్టోరియల్స్ రవి, చంద్రమోహన్‌రెడ్డి, తిప్పేస్వామి, ఎంఈవోలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఈవో యం.సాయిరాం

# యుఐఇఓలో మాంటిస్సొరి ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక గుత్తిరోడ్, సంగమేష్ నగర్‌లో మాంటిసొట్స్ రి పాఠశాలల విద్యా ర్థులు యుఐఇఓ పరీక్షల్లో అంతర్జాతీయ ర్యాంకులు, పతకాలతో విజ యధ ంకా మ్రోగించారు. గత నవంబరు నెలలో యూనిఫైడ్ కౌన్సిల్ వారు అంత ర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యునిఫైడ్ ఇంట ర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ (యుఐఇఓ) పరీక్షలలో మాంఇస్సో రి వి ద్యార్థులు 12 అంతర్జాతీయ ర్యాంకులు, సౌత్ ఇండియాజోన్ ఫస్టు ర్యాంకు లు, నగదు బహుమతులు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు సాధిం చా రు. ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ.. 3వ తరగతి విద్యార్థి గ్రీష్మ, అంతర్జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు, సాయిశ్రీకర్ 6వ తరగతి 38వ రా ్యంకు, 4వ తరగతి విద్యార్థి ఎస్.విద్యశ్రీ 43వ ర్యాంకు, 7వ తరగతి విద్యార్థి పి.రూపేష్ చౌదరి 51వ ర్యాంకు, జి.భవ్యశ్రీ 68వ ర్యాంకు 6వ తరగతి, ఇ.హిమవర్షిణి 3వ తరగతి 91వ ర్యాంకు, బి.పూజా హనీ 75వ ర్యాంకు 9వ తరగతి, అనీబా సుల్తానా 6వ తరగతి 100వ ర్యాంకు, 9వ తరగతి విద్యార్థులు జి.భవిష్య, సి.శ్రీజ 111వ ర్యాంకులు సాధించిడ ంతో పాటు సౌత్ ఇండియా జో న్ మొదటి ర్యాంకులు సాధి ంచారని, ర్యాంకులతో పాటుగా ఇంటర్‌నేషనల్ అచివర్స్‌గా గురి ్తంపు పొందటంతోపాటుగా బం గారు పథకాలు, ప్రశంసా ప్ర తా లు, నగదు బహుమతులు కైవ సం చేసుకున్నారు. వీరితో పా టుగా 5వ తరగతి విద్యార్థులు జి.ప్రీతి, ఎం.శరణ్యలు కూడా జోనల్ స్థా యిలో పతకాలు, ప్రశంసా పత్రాలు చేజిక్కించుకున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు భవిష్యత్ అవస రాల తగ్గట్టుగా ఇంగ్లీష్ భాషపై చక్కని పరిజ్ఞానం పెంపొందేటట్లుగా తమ పాఠవాలల్లో ఉంటుందని పాఠశాలలో కార్యదర్శి కె.మాధవి తెలియజేశారు. విజేతలను ప్రిన్సిపాల్ ఎ.రమాదేవి, బి.పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు.



యుఐఇఓలో ప్రతిభ చాటిన విద్యార్థు లను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

# ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
## - కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓపై వెంటనే చర్యలు తీసుకోవాలి
## - డిఇఓకి ఏఐఎస్ఎ, పిడిఎస్‌యు నేతల వినతి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, కెజిబివల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎ, పిడిఎస్‌యు వి ద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సైన్స్ సెంటర్‌లో డీఈఓను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు జిల్లా క ఆర్యదర్శి వీరేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబం ధనలు వ్యతిరేకంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యా ర్థుల తల్లిదండ్రులను మభ్య పెట్టి అధిక ర్యాంకులు వచ్చాయనే వంకతో మెయిల్స్ అడ్వాన్స్ భ్రమలు కల్పిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఊహ లోకాల్లో విహరించేలాగా పబ్లిసిటీ చేస్తూ ముందుగా మా విద్యా సంస్థలో అడ్మిషన్లు చేయించి ఉటే ఫీజులో రాయితీ ఇస్తామని చెప్పి ఆ తర్వాత విద్యా సంస్థల్లో చేరిన తర్వాత అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు, యూ నిఫార్మ్ ప్రతి, పరీక్ష ఫీజుల పేరుతో అధిక వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రతిభాభారతి, జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్; పిడిఎస్ నగర అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 90 పిటీషన్లు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పక్కీ రప్ప కాగి నెల్లి సోమవారం స్పం దన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూ లల నుంచి విచ్చేసిన ప్రజలు త మ బాధలు, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని దాదాపు 90 పిటీషన్లను అం దించారు. ప్రతీ పిటీషనర్‌తో జిల్లాఎస్పీ ముఖాముఖిగా ఆమ ట్లాడారు. భూత గాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, చిన్నచిన్న రస్తా వివాదాలు, తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణ మే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో దిశ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


పిటీషన్ల సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

# మొబైల్ ఫోన్లను అందజేసిన ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసులు ఈ వారం రోజుల్లో రికవరీ చేసిన సెల్‌ఫో న్లు 123 కాగా ఇందులో ఇతర రాష్ట్రా లు/ప్రాంతాలు ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా ఉచితంగా డోర్ డెలివరీ కోసం పంపిన మొబైల్స్ 07 ఉన్నాయని జిల్లా పోలీసు కార్యాలయం ద్వారా తెలియ జేశారు. ఇప్పటి వరకు ప్రొఫెషనల్ కొరి యర్ సహకారంతో ఇతర రాష్ట్రాల/ ప్రాంతాల ప్రజలకు ఉచిత డోర్ డెలివరీ ద్వారా అందజేసిన మొబైల్ ఫోన్లు మొత్తం 80 కాగా ఇప్పటివరకు మొత్తం బాధజతులకు అందజేసిన మొబైల్స్ మొత్తం 5,448గా తెలియజేశారు. వీటి విలువ దాదాపు 8.84 కోట్లు ఉం టుందని అంచనా. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు దిశ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందుకునేందుకు వచ్చిన బాధిత ప్రజలు పాల్గొన్నారు.


మొబైల్ ఫోన్లను అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

# శ్రీ చైతన్య బాలికల పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సైన్స్‌డే సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డులో గల శ్రీ చైతన్య బాలికల రెసిడెని యల్ పాఠశాలలో సైన్స్ ఎక్ స్పో ప్రారం భోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఎక్స్పోను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లా డుతూ.. సాంకేతికంగా అత్యాధునిక జీవ నం గడుపుతున్నారు అంటే దానికి ప్రధాన భూమిక సైన్స్ అని కొనియాడారు. అనం తరం ఏజిఎం సుబ్బారెడ్డి చేతులు మీదుగా బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా బాలికలు నృత్యాలు, గీతాలాపనతో పాఠశాల ఆవరణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సైన్స్ ఎక్స్పో ప్రారంభోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్ సమీనాఖాన్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారాయణ, ఇన్‌చార్జ్ చంద్రమోహన్, సైన్స్ డిపార్ట్‌మెంట్ తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


సైన్స్ ఫేయిర్‌ను తిలకిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

# కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్షలు
## - జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు దేహదారుఢ్య పరీక్షలతోపాటు ఈవెంట్స్‌కు శిక్షణ



కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థుల కోసం జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న రియల్ టైం ఈవెంట్స్ ఉచిత శిక్షణలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు ప్రారం భించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ ఏ.హనుమంతు ఆధ్వర్యంలో స్థానిక పోలీసు పరేడ్ మైదాన ంలో రియల్ టైం ఈవెంట్స్ ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఎత్తు, బరువు, ఛాతి (పురుష అభ్యర్థులు) కొలిచారు. అనంతరం 100 మీట ర్లు, 1600మీటర్లు, లాంగ్ జంప్ ఈవెంట్స్‌కు ఉచిత శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, రమేష్‌నాయక్, పురుషోత్తం, హెడ్‌కానిస్టేబుల్ నాగేంద్ర, మంజుల, సుమారు 300 మంది కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# దైర్యంగా ఉండు కిష్టప్ప ఏమీ కాదులే..

రాప్తాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోనే యర్రగుంట గ్రామానికి చెందిన కిష్టప్ప ఆరోగ్యం బాగాలేక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నా డు. విషయం తెలుసుకున్న రాప్తా డు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్య నారాయణరెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి దైర్యం చెప్పారు.


కిష్టప్పను పరామర్శిస్తున్న ఎంపిపి

# పుట్టిన రోజు సందర్భంగా బ్లడ్ క్యాంప్

ఎస్కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

.స్థానిక అనంతలక్ష్మి ఇంజినీ రింగ్ కళాశాలలో చైర్మన్ అనంత రాముడు జన్మదినం సందర్భ ంగా బ్లడ్ క్యాంపు నిర్వహిం చారు. పెద్ద ఎత్తున ఇంజినీరి ంగ్ విద్యార్థులు పాల్గొని రక్తదా నం చేశారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సి పాల్ మూర్తి రావు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సురేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బ్లడ్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసరెడ్డిని గెలిపించండి - ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయుల, అధ్యాపకుల, ఆచార్యులను అనునిత్యం గెలిపింపచూసిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని ఫోర్టో (ఫోరమ్ ఆఫ్ రిజిస్ట్రర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్) రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం, ముఖ్య సలహాదారు గాండ్ల పర్తి శివానందరెడ్డి ప్రకటన ద్వారా ఉపాధ్యాయ, అధ్యాపకులను కోరారు. 2017 జూన్ 23 ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన గెజిట్ రాష్ట్రపతి ద్వారా సాధించడం జరిగిందన్నారు. 2017 జూన్ 29 సిపిఎస్ ఉద్యోగులకు డెత్‌కమ్ రిటైర్మెంట్ జీవో నెంబర్ 107 సాధించి సిపిఎస్ ఉద్యోగులకు కొంత ఊరట కలిగించారని వివరించారు. 2017 జులై18న సిపిఎస్ ఉదో ్యగులకు ఫ్యామిలీ పెన్షన్‌జీవో నెంబర్ 121 సాధన ద్వారా మనోనిబ్బరాన్ని కలిగించారని విశదీకరించారు.

# ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న ఇసుకాసురులు
## - పామిడి ఇసుకరీచ్‌ను నిలిపివేయించండి - టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ళను కోరిన రైతులు

పామిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో వాల్టా చట్టానికి తూటు పొడు స్తూ ఇసుకాసురులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారని జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి వెంటనే ఇసుకరీచ్‌ను నిలిపివేసి ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవ స్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి డిమాండ్ చేశారు. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నారని అక్రమ ఇసుక రవాణాను నిలిపివే యించేలా చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానం దరెడ్డికి విన్నవించారు.

ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లా డుతూ పామిడి కొండూరు రోడ్డుకు సమీపంలోని పెన్నానది పరివాహక ప్రాం తంలో ఇసుకను యథేశ్చగా తవేస్తూ అక్రమంగా తరలిస్తున్నారని ఇస ుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయి సాగు, త్రాగునీటికి ఇబ్బ ందులు తలెత్తే ప్రమాదముందని అందువల్ల ఇసుకరీచ్‌ను నిలిపివేయాలని రైతులు ఇసుక అక్రమ తరలింపును అడ్డు కున్నప్పటికీ అధికారులు స్పందించిన దాఖా లాలు లేవని విమర్శించారు. నీటి వనరులు ఉన్నటువంటి ప్రాంతంలో ఇసు కరీ చ్‌కు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. వాల్టా చట్టాన్ని ని ర్వీర్యం చేస్తూ తప్పుదోవ పట్టిం చి ఇసుకరీచ్‌కు అనుమతు లి చ్చిన అధికారులు కోర్టుకు సమాదానం చెప్పాల్సి వుందన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి ఇసుక రీచ్‌ను నిలిపి వేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తూ తప్పుడు నివేది కలు అందించి ఇసుకరీచ్ మంజూరు చేయి ంచిన అధికారులను సస్పెండ్ చేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకా సురులపై కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి హెచ్చరించారు.


పెరుమాళ్ళకు విన్నవిస్తున్న రైతులు

# వెన్నపూజ రవీంద్రారెడ్డి గెలుపుకు సహకరించండి

పామిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీ ంద్రారెడ్డి గెలుపుకు సహకరి ంచి అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ పీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుంతకల్లు మున్సిఫల్ మాజీ చై ర్మెన్లు చైర్మెన్ రామలింగప్ప, జిం కల రామాంజనేయులు పిలుపుని చ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ని అణమిరెడ్డి ఫ్యాక్టరీలో సోమవారం వైసీపీ శ్రేణులు, సర్పంచులు ఇతర ప్ర జా ప్రతి నిధులతో సమావేశాన్ని నిర వ్రహించారు. ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మీరంతా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చే స్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ గ్రామీణ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించాలని కోరారు. ఈకార్యక్రమంలో వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, బిబిఎస్ ఆసిఫ్, హరి నాథ్‌రెడ్డి, అణిమిరెడ్డి, ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, నాలూరు రమణారెడ్డి, నక్కా ఓబుళేసు, నాగేశ్వర్‌రెడ్డి, సుంకప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామలింగప్ప

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలను పరామర్శించిన ద్విసభ్యకమిటీ సభ్యులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన చీమల రామమూర్తి కు మార్తె అనారోగ్యంతో బాధపడు తు అనంతపురం సర్వజన ఆ సు పత్రిలో చికిత్స పొందుతుంటే సోమవారం శింగనమల నియో జకవర్గం ద్విసభ్యకమిటీ స భ్యు లు ముంటిమడుగు కేశవరె డ్డి, జిల్లా టిడిపి సీనియర్ నాయకుడు మాజి జడ్పిటీసీ రామలింగా రెడ్డి,తె లుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య సమ స్యలను అడిగి తెలుసుకున్నారు.వారికి అన్నివిదాలుగా సహాయ సహ కారాలు అందిస్తామని భరోసకల్పించారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో అంజి, రాము,చిన్నఎల్లప్ప,శ్రీరాములు తదితిరులు పాల్గొన్నారు.


అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

# వైభవంగా పంపనూరు శ్రీ మలహోబిల లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఆత్మకూరు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామ సమీపాన గల కొవడపై వెల సిన శ్రీ మలోబిల లక్ష్మి నరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు బుధవా రం నుంచి ప్రారంభం కానున్నా యని ఆలయ ఈఓ నరసింహరెడ్డి తెలిపారు.మార్చి 1వ తేది నుండి మార్చి 9వ తేది వరకు 9 రోజుల పాటు స్వామి వారి బ్రహ్మో త్సవాలు ఘనంగా నిర్వహిస్తామ న్నా రు.1వ తేదిన స్వామి వారి ఉత్స వమూర్తులను పి.కొత్తపల్లి గ్రామం నుండి మేళతాళములతో కొండమీద గల మూలవిరాట్ శ్రీ మలహోబిల లక్ష్మినరసింహస్వామి సన్నధికి చేర్చబడు న్నా రు.6వ తేదిన స్వామి వారి కళ్యాణోత్సవం,7వ తేదిన రథోత్సవం. 8వ తేదిన పరుష,9వ తేదిన వసంతోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నా రు.కావున భక్తులందరు ఉత్సవాలల్లో పాల్గొని భగవంతుని అనుగ్రహ మునకు పాత్రులగువలెనని కోరుచున్నారు.


శ్రీ మల హోబిల లక్ష్మినరసింహస్వామి మూల విరాట్

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..యువకుడు మృతి

ఆత్మకూరు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో నంద కిరణ్‌రెడ్డి (27 సం) అనే యువకుడు మృతి చెందిన ఘటన ఆత్మకూరు గ్రామ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద సోమవారం చోటుచేసు కుం ది.స్థానిక ఎస్ఐ రంగడు యాదవ్ తెలి పిన వివరాలు మేరకు బెలుగుప్ప మం డలం రామసాగ్రరం గ్రామానికి చెం దిన తిమ్మారెడ్డి కొడుకు నందకిరణ్‌రెడ్డి వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం స్వగ్రామం నుంచి అనంత పురం కు వెళ్లి వ్యక్తగత పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామైనా రామసా గరంకు వచ్చుక్రమంలో ఆత్మకూరు సమీపాన గల సి.సిద్దరాంపురం బైపాస్ కూడలి వద్ద ఆత్మకూరుకు చెందిన శివారెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా రోడ్డు దాటుతూ నంద కిరణ్‌రెడ్డిని ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో నందకిరణ్‌రెడ్డికి తలకు తీవ్రంగా గాయాలు కావడంతో చికిత్స కోసం 108 ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ బాధితుడు మృతి చెందాడని తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టుతామన్నారు.


మృతి చెందిన యువకుడు

# జగనన్న శాశ్వత భూ హక్కు రైతులకు వరం - సర్వేయర్

రాప్తాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన వైఎస్ఆర్ జగన న్న శాశ్వత భూ హక్కు, భూ రక్షణ పథకం రీ సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాప్తాడు మండల సర్వేయర్ రామాంజినేయులు పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి రెవెన్యూ గ్రామంలోని సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే యర్ మాట్లాడుతూ.. నేడు శ్రీ తిరుమల కొండరాయ స్వామి దేవస్థా నంలో రైతులతో ముఖ్య సమావేశం నిర్వహిస్తున్నాము. ప్రతి ఒక్క రైతు తప్పకుండా తమ భూమి పాస్ పుస్తకం, ఫోన్ నెంబర్‌తో హాజరు కావాలన్నారు. గ్రామ ంలో రీ సర్వే 80 శాతం పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివా లయ సర్వేయర్లు శ్రావణ్ సలీమ్ షేక్షావలి, ప్రతాప్ భాగ్య శివకుమార్, నరేష్ అశోక్, అన్సారీ సెక్రెటరీలు రేఖా శారద, విజయ్ రైతులు పాల్గొన్నారు.


సర్వే గురించి రైతులకు తెలియజేస్తున్న రామాంజినేయులు

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు జోరు ప్రచారం

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో పశ్చి మ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్ద తుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పాతూరులోని పవర్ ఆఫీసులో ఉద్యోగస్తులం దరినీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపిం చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ, మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ ముర ళీమోహన్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ క ృష్ణకుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మినరసింహా, అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు వడ్డే మనీ, దేరంగుల వెంకటాద్రి, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మార్కెట్ శ్రీధర్, సురేష్ చికెన్ గోపాల, రాయల్ సునీల్, రాయల్ పిఎన్ రాజు, జాలరి మదన్ మోహన్, రూపనగుడి రవికుమార్, గంగాద్రి అబ్దుల్ సైలు సురేష్ చాంద్ బాషా గురు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నేతలు

# హిజ్రాలపై దాడులను అరికట్టాలి

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

హిజ్రాల పై దాడులు రోజు రో జుకు ఎక్కువుతున్నాయి వాటి ని అరికట్టి నకిలీ హిజ్రాలను అరెస్టు చేయాలని సోమవారం బుక్క రాయసముద్రం పోలీసుస్టే షన్ ఎదుట హిజ్రాల సంఘం ప్రతిని దుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్ర మం చేపట్టి పోలీసులకు ఫిర్యా దుచేశారు. కొందరు నకిలీ హిజ్రా లు మా వెంట పడి మమ్మలను బెదిస్తూ డబ్బులు డిమాండు చేస్తున్నడని పోలీసులకు తెలిపారు.పోలీసులు కేసు దర్యాప్తుచేయుచున్నారు.


పోలీసులకు ఫిర్యాదుచేయడానికి వచ్చిన హిజ్రాలు

# నేడు దినసరి శుక్రవారం మార్కెట్ రుసుము వసూలుకు వేలం పాట

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో దినసరి శుక్రవారం సంత మార్కెట్‌లో రుసుము వసూలు చేసుకొను హక్కునకు సంబంధించి 2023-2024 సంవ త్సరంకు బహిరంగ వేళం ఈ నెల 7న నిర్వహించగా దినసరి శుక్రవారపు సంత మార్కెట్ వేలం పాట దారులు పాల్గొన్నందున వాయిదా పడింది. కావున నేడు (28-02-2023) ఉదయం 11 గంటలకు తిరిగి బహిరంగ వేలం అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించబడునని కమిషనర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఉపాధి పనులు చేపట్టండి
## - సిపిఐ మండల సహాయ కార్యదర్శి మధు యాదవ్

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఎటువంటి పనులు లేక ఉపాధి హామీ కూలీ లు, వ్యవసాయ కూలీలు ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే ఉపాదిహామీ పనులు చేపట్టాలని సిపిఐ మండల సహాయ కార్య దర్శి మధు యాదవ్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. సోమవా రం మండల కేంద్రంలోని ఎంపి డిఓ కార్యాలయం ఎదుట వారు ఉపాధిహామీ పనులు చేపట్టాలని ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధిహామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని కూలీ 600 రూపాయలకు పెంచాలని, అనేక సార్లుప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేదని ఇప్పటికైనా స్పంది ంచాలన్నారు. చేసిన పనులకు గిట్టుబాటు ధర లేక కూలీలు ఇబ్బంది పడు తున్నారని కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని వారు పేర్కొన్నారు. అనంతరం ఎంపిడిఓ నిర్మలాకుమారికి ఏపిఓ శ్రీనివా సులకు వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలోచేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, భయన ్న, రామసుబ్బారెడ్డి, చెన్నప్ప, కోనప్ప, తాతయ్య, ఆదెన్న, నాగరాజు, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మి, శివ, పరమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపిడిఓకి వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నేతలు

# ఆదరణ సేవా సమాజ్ ట్రస్టుకు నాలుగు ఫ్యాన్లు వితరణ

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న ఆదరణ సేవా సమాజ్ ట్రస్టుకు అనంతపురం టౌన్ సంగమేష్ నగర్, వాస్తవ్యులు బృందావన్ ట్రేడర్స్ వ్యవస్థాపకులు (ఏసియన్ పెయిం ట్స్ డీలర్స్) కృష్ణకిషోర్, లింగమ య్య, విజయప్రతాప్, బయన్న, వా రి కుటుంబ సభ్యులు అందరూ రూ. 10,400 విలువ చేసే క్రాంప్టన్ ఫ్యాన్లను ట్రస్టుకు అందించారు. ఈ సంద ర్భంగా సోమవారం అనంతపురం పట్టణంలో ఆజాద్ నగర్‌లో ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు సభ్యులకు అందజేశారు. వృద్ధులు, పేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఆదరణ హోం అందజేయడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.


ఫ్యాన్లు ట్రస్టు సభ్యులకు అందజేస్తున్న దృశ్యం

# దొరికిన సెల్ ఫోన్‌ను పోలీసులకు అందజేసిన సురేంద్రనాథ్‌రెడ్డి ఆదర్శం - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసు లకు అందజేసి సరేంద్రనాథ్‌రెడ్డి ఆదర్శమని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ప్రశంసిం చారు. చాట్‌బాట్ సేవల ద్వారా ఫోన్లను రిక వరీ చేసి బాధితులకు ఎస్పీ అందజే స్తున్నా రు. సురేంద్ర నాథ్‌రెడ్డి ఓ మొబైల్ ఫోన్ కం పెనీలో రీజనల్ సేల్స్ మేనేజర్‌గా పని చేస్తు న్నారు. ఇతనికి ఇటీవల ఇతరుల ఫోన్ దిరి కింది. ఆ ఫోన్‌ను జిల్లా పోలీసు ఫోన్ల రిక వరీ విభాగానికి అందజేశారు. ఫోన్‌లో చాలా ముఖ్య సమాచారం వివరాలు నిక్షిప్తం చేసి ఉంటారని గుర్తించి ఫోన్ దొరికిన వెంటనే పోలీసులకు అందజేసి సహకరించడాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.


దొరికిన ఫోన్‌ను చూపు తున్న సురేంద్రనాథ్‌రెడ్డి

04ATP27_04ATP27.qxd 27-02-2023 PM 10:58 Page 1



## కురుబ కార్పొరేషన్ చైర్మన్ ఇంటికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

బత్తలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలకేంద్రంలోని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి కోటి సుధల స్వగృహానికి విచ్చేశారు. అంతకుముందు మండలకేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో మంత్రికి వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సోమవారం మంత్రి అనంతపురం నుండి చిత్తూరుకు వెళుతూ చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, కదిరి, పుట్టపర్తి ఎంఎల్‌ఏలు డాక్టర్ పివి సిద్దారెడ్డి, శ్రీధర్‌రెడ్డిలతో కలిసి చైర్మన్ నివేశానికి వచ్చారు. చైర్మన్ గృహప్రవేశ సమయంలో కుదరక రాలేక పోయారని, ఇప్పుడు ఇదే మార్గంలో వెళుతూ తేనేటి విందుకు హాజరైనట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ నాయకు లకు ఘన స్వాగతం పలికారు. ఇంటికి వచ్చిన మంత్రికి చైర్మన్‌తో పాటు జెడ్పిటిసి సభ్యురాలు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం కొద్దిసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. అంతకు ముందు చిత్తూరు నుండి అనంతపురంలో జరుగుతున్న వైకాపా అనుబంధ సంఘాల చైర్మన్ల, డైరెక్టర్ల సమీక్షా సమావేశాలకు వెళుతుండగా నాలుగురోడ్ల కూడలిలో చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, మండల కన్వీనర్ బయపరెడ్డి, సచివాలయ కన్వీనర్ జయరామిరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘణ్వాగతం పలికారు. మంత్రికి ఈ సందర్భంగా పూల మాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన అనంతపురం వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కమతం కాటమయ్య, వైస్ ఎంపిపి గజ్జల వెంగళ్‌రెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐ శ్రీహర్ష తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.


చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు ఇంట్లో సమావేశమైన మంత్రి, ఎంపి, ఎంఎల్‌ఏలు


మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న జెడ్పిటిసి కోటి సుధ

## పార్టీ పటిష్టతకు పని చేయండి

### - అనుబంధ సంఘాల అధ్యక్షులతో ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పార్టీ పటిష్టతకు అంతా కలిసి పని చేయాలని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నూతనంగా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వారు సోమవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శాలువాలతో సత్కరించారు. తమ ఎన్నికకు సహకరించినందుకు వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను సత్కరించిన వారిలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరాలు ఉన్నారు. కాగా పెద్ద ఎత్తున వైసీపీ నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న అనుబంధ సంఘాల అధ్యక్షులు

## కన్నుల పండువగా పీఠాధిపతుల అడ్డపల్లకీ మహోత్సవం

### - పురవీధుల గుండా అడ్డపల్లకీలో ఊరేగిన పీఠాధిపతి శ్రీ చెన్నబసవరాజేంద్ర మహాస్వామి - వేలాదిగా హాజరైన భక్తజనం-ప్రత్యేకాకర్షణగా నిలిచిన మఠం ఏనుగు గజలక్ష్మి - దారిపొడవునా పీఠాధిపతుల ఆశీర్వాదాలు పొంది ప్రసాదాలందుకున్న భక్తులు - ఉత్సవంలో ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ, శ్రీ కళ్యాణిస్వామి - ఆకట్టుకున్న కళాకారుల భరతనాట్యం, నృత్య ప్రదర్శనలు, కోలాటం, శివపార్వతుల నృత్యాలు


పీఠాధిపతులకు పాదపూజ నిర్వహిస్తున్న దృశ్యం


శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామికి గండపెం డేరం తొడుగుతున్న సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ


పల్లకీలో ఊరేగుతున్న పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి


పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి, శ్రీ కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ, వీరశైవ సమాజ పెద్దలు


వీరభద్రుడు నృత్యం చేస్తున్న దృశ్యం


అందరినీ ఆకట్టుకున్న గజలక్ష్మి


శివపార్వతుల వేషదారుల నృత్య ప్రదర్శన


అమ్మ తొలిదైవం చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శన

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని శ్రీ గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు శ్రీ చెన్నబసవరా జేంద్ర మహాస్వాముల అడ్డపల్లకీ ఉత్సవం శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ అష్టమి సోమవారం వడ్డేర్ల సంఘం సేవలో భాగంగా వైభవంగా జరిగింది. ఈనెల 24వ తేది నుండి ప్రారంభమైన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పీఠా ధిపతులు మండల పరిధిలోని బూగదవి గ్రామంలో ఆదివారం రాత్రి విడిది చేయగా సోమవారం అక్కడ పూజా కార్యక్రమాలు ముగించుకొని స్థానిక వెలిగొండ రస్తా వద్దనున్న విడిది మఠానికి చేరుకోగా ఘనంగా స్వాగతం లభించింది. సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ ఆధ్వర్యంలో ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం శ్రీ కళ్యాణిస్వామి, ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకుడు విరుపాక్షి, వీరశైవ సమాజ పెద్దలు తదితరులు పీఠాధిపతికి పాద పూజ నిర్వహించి హారతులు పట్టారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో పీఠాధి పతులు అశీనులుకాగా సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ ఆయన కాలికి గండపెండేరాన్ని తొడిగి ఆశీర్వచనాలు పొందారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి (మఠం ఏనుగు) ముందు నడుస్తుండగా అడ్డపల్లకీ గ్రామోత్సవం గాంధీబజార్, చాబా ల రోడ్డు గుండా వైభవంగా కొనసాగింది. దారి పొడువునా బాణా సంచా పేల్చుతూ భక్తులు పూలజల్లులు కురుపించగా పీఠాధిపతులను దర్శించుకొని అనేక మంది ఆశీస్సులు పొందారు. ఉరవకొండకు చెందిన అమ్మ తొలిదైవం సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ నేతృత్వంలో విద్యార్థులు ట్రాక్టర్‌పై చేసిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరభద్రుడి వేషదారుల నృత్యాలు, వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల నృత్యాలు, డోలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, చెక్కభజనలు, శివపార్వతులు, మోహిణీ భస్మాసు రుల నృత్యాలు, గజలక్ష్మి గ్రామోత్సవంలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏఎస్ఐ హనుమంతరెడ్డి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## శివాయ..విష్ణురూపాయ..శివకేశవులు ఒక్కటే

### - అందుకు నిదర్శనం యాడికి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం
### - మార్చి 1 నుండి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

యాడికి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

శివాయ విష్ణురూపాయ, శివరూపాయ విష్ణవే, శివస్యహృదయం విష్ణు, విష్ణోష్చ హృదయం శివః ఈ శ్లోకానికి అర్థం శివకేశవులకు బేధం లేదని, వారు ఇరువురు ఒకరి హృదయంలో ఒకరు కొలువై వున్నారని, శివుడు, విష్ణుమూర్తి ఇద్దరూ సమానమేనని అర్థం. అందుకు నిలువెత్తు సాక్ష్యం యాడి కిలో వెలసిన శ్రీశివలక్ష్మీచెన్నకేశవస్వామి విగ్రహం. ఈ ఆలయంలో ఒకే పీఠంపై శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామితో పాటు శివలింగం కూడా వెలిసి వుండడం విశేషం. అందుకే ఈ ఆలయాన్ని శ్రీశివలక్ష్మీచెన్నకేశవస్వామి ఆల యంగా భక్తులు పిలుస్తారు. అందుకే ఈ ఆలయంలోని స్వామివారిని శివభ క్తులు, విష్ణు భక్తులు అందరూ కొలు స్తారు. అందరూ కలిసి అత్యంత వైభ వంగా స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో వుంది. పూర్వం శ్రీశివలక్ష్మీచెన్నకేశస్వామి ఆలయంలో ప్రతిరోజు విశేషంగా పూజలు, వేడుకలు జరిగేవట. అందుకే యాడికి గ్రామానికి వేడుకాపురం అనే పేరు వుండేదని పెద్దలు చెబుతూ వుంటారు. అంతటి ఘనకీర్తి కలిగిన ఈ ఆలయంలో స్వామివారికి కాలక్రమేనా వేడుకలు నిర్వహించడం తగ్గిపోయింది. వేడుకలు తగ్గిపోవడంతో ఊరు పేరు కూడా వేడుకాపురం నుండి వేడుకగా మారి యాడికిగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ఈ ఆలయంలో పాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. పాల్గుణ పౌర్ణమి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామివారికి కళ్యాణం జరిపించి, అదే రోజు సాయంత్రం బ్రహ రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంతేకాకుండా ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా వుంది. సాధారణంగా విష్ణు రూపంలో వున్న చెన్నకేశవస్వామికి ఎడమవైపు చేతిలో శంఖం, కుడివైపు చేతిలో విష్ణుచక్రం వుంటాయి. కానీ ఇక్కడ స్వామివారి విగ్రహానికి భిన్నంగా ఎడమ చేతిలో విష్ణుచక్రం, కుడిచేతిలో శంఖం వుంటాయి. అందుకే ఈ గుడి ఎంతో ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ చెన్నకేశవస్వామి ఎంతో మహిమ కలవాడని పురోహితులు, గ్రామ పెద్దలు చెబుతుంటారు. కోరిన కోర్కెలు నెరవేర్చి ప్రజల కష్టాలు తీరుతాయని భక్తుల విశ్వాసం. ఈ ఆలయాన్ని విజయనగరరాజుల కాలంలో జనమేజయుడు అనే మహారాజు నిర్మించారని చరిత్ర చెబుతుంది. ఆలయ గర్భగుడి నిర్మించగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో స్వామివారి ముఖమండపం, ప్రధాన గోపురం, ఆలయ గోపురాలు నిర్మిం చారు. ప్రధాన గోపురం పూర్తిస్థాయిలో నిర్మించకుండా అంసపూర్తిగా మిగిలి వుండడంతో 16 సంవత్సరాల క్రితం తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆలయ ప్రధాన గోపురాన్ని పూర్తి స్థాయిలో నిర్మించారు. కొత్త రంగు లతో కళకళలాడుతున్న ఆలయ గోపురానికి గత ఏడాది వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో రంగులు వేయించారు. అలాగే స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహించే రథానికి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో రంగులు వేయించారు. దీంతో కొత్తరంగులు, హంగులతో ఆలయం రథం కనువిందు చేస్తున్నాయి. భక్తులకు రెట్టింపు ఉత్సాహం వస్తోంది. ఆలయానికి పలు రకాల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను అంగరంగవైభ వంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీసభ్యులు, గ్రామపె ద్దలు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మార్చి 1వతేదీ నుండి స్వామివారి బ్రహ్మో త్సవాలను ఘనం గా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మార్చి 1న మంగళవారం పుష్పవిమానోత్సవసేవ, 2న బుధవారం సింహవాహన సేవ, 3న గురువారం శేషవాహనసేవ, 4న శుక్రవారం హనుమద్ వాహ నసేవ, 5న శనివారం గరుడోత్సవసేవ, 6న ఆదివారం గజేంద్రోత్సవ సేవ, 7న సోమ వారం స్వామివారి కళ్యాణం, రథోత్సవం, 8న మంగళవారం అశ్వ వాహ నసేవ, పారువేట, రాతిదూలం పోటీలు, 9న బుధవారం హంస వాహ నసేవ, పట విసర్జన, 19న గురువారం సయ్యనోత్సవసేవతో శ్రీలక్ష్మీచె న్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని అర్చకులు, గ్రామపెద్దలు తెలిపారు.


శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి మూలవిరాట్టు


ఆలయ గోపురం

## భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి అభ్యర్థించారు. సోమవారం భూ మిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవితో కలిసి హెచ్ ఎల్‌సి కాలనీలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యాలయంలోని ఉద్యోగులకు కరపత్రాలు అందించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమ రాయల సీమ గ్రాడ్యుయేట్ శాసన మండలి ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డికి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి ఉమాదేవి, మారుతి కుమార్‌గౌడ్, దేవళ్ల మురళీ, రాజారావు, కూచిహరి, సుధాకర్ యాదవ్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, టైలర్ శీనా, జేయం బాషా, అజీజ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

## నేత్రపర్వంగా శ్రీ చంద్రమౌళీశ్వరుడి ఐరావత వాహనోత్సవం

### -హాజరైన పీఠాధిపతి, ఉత్తరాధికారి, సహాయ కమీషనర్

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గవిమఠ సంస్థానంలో వెలిసిన శ్రీచంద్రమౌళీశ్వర బ్రహ్మో త్సవాల్లో భాగంగా అష్టమి సోమవారం రాత్రి శ్రీ ఐరావత వాహనోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. స్థానిక శ్రీ చంద్రమౌ ళీశ్వరస్వామి, శ్రీ గవి సిద్దేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవ రాజేంద్రస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం శ్రీ కళ్యాణి స్వామి, మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ వెంటరాగా మంగళవాయి ద్యాల నడుమ ప్రత్యేకంగా, శోభాయమానంగా తీర్చిదిద్దిన శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవమూర్తిని ఐరావత వాహన రథంపై కొలువుదీరా్చరు. అనంతరం స్వాములు ఉత్సవం ముందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామి ఉత్సవ రథం ఎదురుబసవన్న గుడివద్దకు వెళ్లగా అక్కడ అర్చకులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తిరిగి యధాస్థానానికి చేర్చడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వీరశైవ సమా జం పెద్దలు బి.పి.వీరప్ప తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం మధ్యాన్నం మహా గణారాధన, రాత్రి శ్రీ బసవేశ్వర వాహనో త్సవం జరుగనుంది.


శ్రీ చంద్రమౌళీశ్వరస్వామికు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పీఠాధిపతి, ఉత్తరాధికారి, సహాయ కమీషనర్ తదితరులు


ఐరావత వాహనంపై కొలువైన శ్రీ చంద్రమౌళీశ్వరుడు

**గవిమఠాన్ని సందర్శించిన తహశీల్దార్ :** బ్రహ్మోత్సవాల వేళ సోమవారం రాత్రి తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ గవిమఠాన్ని సందర్శించారు. ఆయన పీఠాధిపతి శ్రీ జగద్గురు చెన్నబస వరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మను కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆరా తీశారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## నేటి నుండి పెద్దపప్పూరు మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజాసంక్షేమయాత్ర

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గం వ్యాప్తంగా తలపెట్టిన ప్రజా సంక్షేమయాత్ర మంగళవారం నుండి పెద్దపప్పూరు మండలంలో ప్రారంభంకానుంది. మండలంలోని ముచ్చుకోట గ్రామం నుండి ప్రారంభమై దాదాపు పది రోజుల పాటు ఈ యాత్ర కొనసాగనుంది. ఇందుకోసం మండల వైసిపి నాయకులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. పూలతో స్వాగత సత్కారాలతో అడుగడుగునా నీరాజనం పలకనున్నారు. ప్రజా సంక్షేమయాత్రలో భాగంగా మొదటి రోజు మంగళవారం మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, అమ్మలదిన్నె, జె.కొత్తపల్లి గ్రామాల్లో చేపట్టనున్నారు. రెండవ రోజు మార్చి 1న కొత్తపల్లి, నారాపురం, సోమనపల్లి, తిమ్మనచెరువు, జూటూరు, 2న జూటూరు, వెంగంపేట, నరసాపురం, పెండేకల్లు, 3న పెండేకల్లు, కుమ్మెత, సుంకేసులపల్లి, అత్తిరాళ్ల దిన్నె, కొట్టాలపల్లి, 4న కొట్టాలపల్లి, కమ్మ వారిపల్లి, పసలూరు, గార్లదిన్నె, బొందలదిన్నె, 5న బొందలదిన్నె, పెద్ద ఎక్కలూరు, కొండాపురం, చెర్లోపల్లి, 6న చెర్లోపల్లి, తురకపల్లి, తాండా, దేవునిఉప్పలపాడు, 7న దేవునిఉపలపాడు, రెడ్డిపల్లి, చిన్నఎక్కలూరు, చాగల్లు, 8న చాగల్లు, తబ్జుల, శింగనగుట్టపల్లి, 9న శింగనగుట్టపల్లి, చిక్కేపల్లి, నా మనాంకపల్లి, షేక్‌పల్లి, ధర్మాపురం, 10న ధర్మాపురం, చింతలపల్లి, చిన్నపప్పూరు, పెద్దపప్పూరు గ్రామా ల్లో ప్రజాసంక్షేమయాత్ర చేపట్ట నున్నారు. చివరిరోజు పెద్దపప్పూరు మండల కేంద్రంలో బహిరంగసభ ఏర్పాటు చేయనున్నారు.


ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## మితిమీరిన రౌడియిజాన్ని, దౌర్జన్యాన్ని సమసమాజం వెలివేస్తుందన్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలి

### - మహిళా ప్రజాప్రతినిధికి అవమానం జరిగితే స్థానిక ప్రజా ప్రతినిధి స్పందించే తీరు ఇదేనా ?
### - జరిగిన ఉద్రిక్త సంఘటనలకు తెరతీసిన బాధ్యులు ఎవరో ప్రజలందరికి తెలుసు
### - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కందికుంట

కదిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : మితిమీరిన రౌడియిజాన్ని, దౌర్జన్యకాండను సమసమాజం వెలివేస్తుందన్న సంగతి ఇటు పోలీసులు, అటు ప్రజాప్రతినిధులు గుర్తెరిగి మసలుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హితవు పలికారు. ఈ సందర్భంలో స్థానిక కందికుంట నివాసంలో సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఓ మహిళా ప్రజాప్రతి నిధి తిరుమాడ వీధుల్లోని చిరువ్యా పారులకు మద్దతుగా మాట్లాడితే ఓ పోలీస్ అధికారి దూషణ, భూషణలకు దిగడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. అలాంటి పోలీసు అధికారికి మందలించి చివాట్లు పెట్టాల్సిన స్థానిక ప్రజాప్రతినిధి మహిళా కౌన్సిలర్ పట్ల స్పందించే తీరు ఇదేనానని కందికుంట సూటిగా ప్రశ్నించారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివాసం ఉంటారన్న సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి ఓ పోలీసు అధికారికి వత్తాసు పలకడాన్ని టిడిపి శ్రేణులతో పాటు యావత్తు మహిళాలోకం ఖండిస్తున్నారన్న సంగతి తెలుసుకుంటే మంచిదన్నారు. చంద్రబాబును విమర్శించే స్థాయి స్థానిక ప్రజాప్రతినిధికి లేదన్నారు. బాబాయ్‌ని హత్యచేసిన క్రిమిన ల్స్, కోడికత్తి క్రిమనల్స్ గురించి మాట్లాడితే అందరూ హర్షిస్తారన్నారు. 21 కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి పార్టీలో కొనసాగుతున్న ప్రజాప్రతినిధికి నేరచరిత గురించి మాట్లాడే అర్హత ఏమాత్రం లేదన్నారు. కదిరిలో సిఐ, వైసిపి నాయకులతో పోరాడిన తెలుగు మహిళల పోరాట స్ఫూర్తి అభినందనీయం అన్నారు. లాఠీచార్జ్ జరిగితే మహిళలు చూపిన చొరవకు శిరస్సు వంచి అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకున్న సందర్భంలో కొంత మంది పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించారన్నారు. పోలీసు ఉన్నతస్థాయి అధికారి మాట లతో వ్యవస్థపై నమ్మకం గౌరవం మరింత పెరిగింద న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో జీతభత్యాలు తీసుకునే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకుంటే అందరూ ప్రేమానురాగాలు చూపించి వారికి ఆదరణ అభిమానాలు చూపుతారన్నారు. పోలీసు అధికారి మితిమీరిన అధికార మదం, అహంకారానికి ప్రతిరూపం, విధి విధానంలో గర్వంతో కదిరి లో జరిగిన ఉద్రిక్త సంఘ టనలకు కారణభూతుంగా నిలిచారన్నారు. అటు వ్యక్తికి స్థానిక ప్రజాప్రతినిధి మద్దతుగా మీడియా సమావేశం పెట్టి ఇష్టాను సారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ప్రజల మానప్రాణాలను కాపాడడానికి ప్రాణ త్యాగాని కైనా తాను సిద్ధమేనని కందికుంట హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజశేఖర్‌బాబు, డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

## కాలవ శ్రీనివాసులు, శ్రీధర్‌చౌదరిని కలిసిన ఆకుల విజయ్‌కుమార్‌బాబు

నార్పల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌ దరిని నార్పల మండల యువ నాయకులు ఆకుల విజయ్‌కు మార్‌బాబు సోమవారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురితో కాసేపు మండల సమస్యలపై చర్చించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకుని రావాలని ముఖ్యంగా మీలాంటి యువత పార్టీకి మంచి బలాన్ని ఇస్తుందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు రైతు అధికారిక ప్రతినిధి తలారి తిప్పన, రాయవరం శ్రీరాములు, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరిని కలిసిన ఆకుల విజయ్‌కుమార్


కాలవ శ్రీనివాసులుకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న విజయ్‌కుమార్

## ఇంటర్మీడియెట్ పబ్లిక్‌ప్రాక్టికల్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

.ఇంటర్మీడియెట్ పబ్లిక్ ప్రాక్టికల్స్ రెండవ సంవత్సర సైన్స్ విద్యార్థులకు స్పెల్-1 (జెనరల్)85 పరీక్ష కేంద్రాలలో అనగా అనంతపురం జిల్లాలో 52, శ్రీ సత్యసాయి జిల్లాలో 33లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అలాగే ఒకేషనల్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు 16 పరీక్ష కేంద్రాలలో అనగా అనంతపురం జిల్లాలో 5, శ్రీ సత్యసాయి జిల్లాలో 11లలో జరిగాయి. ఇంటర్మీడియెట్ బోర్డు వారు నియమించిన అబ్జర్వర్ నాగమణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ రవిలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సూచనలు ఇవ్వడం జరిగింది.

## శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో యాంటీ ర్యాగింగ్ మీద అవగాహన సదస్సు

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో అసోషియేట్ డీన్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎన్.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ గురించి అవగాహన దస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ.రవి శంకర్ ర్యాగింగ్ గురించి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అనేది పెను భూతం లాంటిది కావున ర్యాగింగ్ అనే చట్ట రీత్యా నేరం అన్నారు. సమన్వయ కర్త డాక్టర్ పూర్ణిమని నయిమం చారన్నారు. ఏ విద్యార్థి అయినా ర్యాగింగ్‌కి ఇబ్బంది పడుతుంటే యాంటీ ర్యాగింగ్ కమిటీకి నివేదిక అందజేయాలని ఆయన సూచించారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్‌ని దృష్టిలో ఉంచుకుని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహ భావంతో మెలగాలని కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ ఎన్.నారా యణరెడ్డి విద్యార్థులకి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోషియేషన్ డీన్ డాక్టర్ ఎ స్.నారాయణరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.10 కోట్ల నిధులు ఉన్నాయి...ప్రజోపయోగ పనులు చేపట్టండి

### - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా మినరల్ ఫౌండేషన్ డిఎంఎఫ్‌ల ద్వారా ఉత్పత్తి చేయడిన నిధులను ప్రజలకు ఉపయోగపడే మంచి పనులకు వినియోగించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు వివిధ శాఖల అధికారులు, మైనింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మైనింగ్ సంబంధిత కార్యకలాపాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలు మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రాథమిక సౌకర్యాలను అదించడమే లక్ష్యంగా సుమారు 10 కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని, వాటిని సమగ్రంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మైనింగ్ సంబంధిత కార్యకలాపాల్లో ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యాలను కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 55 పనులు పూర్తి చేయడం జరిగిందని, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో 15 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. సర్వశిక్ష అభియాన్ క్రింద 361 పనులు పూర్తి చేయడం జరగిందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం నుండి ఈ నిధుల ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కొరకు నివేదికలు సిద్ధంగా చేయాలని, ఆ నివేదికలను డిఆర్‌డిఏ పిడికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ఈ నిధులు ఎలా అమలు చేయాలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ అధికారులు, బాలసుబ్రమణ్యం, రాంబాబు, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రషీద్, పి.ఆర్.అధికారి విజయ్‌శేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్